# గేలం కొరికిన చేప

## రాధా మనోహరన్



[కరుణాకరానికి తళతళా మెరుస్తున్న చేప బంగారు ముద్దలా కనిపించింది. కానీ ఆంజనేయులు గారు జీవితాన్ని బాగా చదివిన వ్యక్తి. ఎక్కడ గేలంవేస్తే చేప చిక్కుతుందో ఆయనకి బాగా తెలుసు. గేలాన్ని కొరికే చేప గేలాన్ని నీళ్ళలోకి లాగుతున్నాననుకొంటుంది. తనే బయటికి వెళ్తాననే సంగతి దానికితెలీదు. అంతేకాదు దానికి తోడుకూడా కావాలి]

11 ఏప్రిల్ 1968

పటేల్ నగర్, న్యూఢిల్లీ — 8.

డియర్ కరుణాకర్,

నమస్తే. అమెరికా నుంచి డాక్టర్ హల్టన్ గారు ఈ రోజే వచ్చారు. వారిని పాలం విమానాశ్రయంలో నేనే రిసీవ్ చేసుకున్నాను. వారి కార్యక్రమావళి ప్రకారం ఆగ్రా చూసి ఢిల్లీలో పని ముగించుకొని 18 వ తేదీ పదరన్ ఎక్స్‌ప్రెస్‌లో విజయవాడ వస్తాము స్టేషన్‌కి ఏదైనా వెహికిల్ తీసుకొని రాగలరని ఆశిస్తున్నాను.

గుంటూరు, చుట్టుపట్ల ఉన్న చారిత్రాత్మక ప్రదేశాలు చూడాలని శ్రీ హల్టన్ చాల ఉత్సాహంగా ఉన్నారు. ఆర్కియాలజీలో వారు చేస్తున్న పోస్టు డాక్టరల్ రిసెర్చికి ఈ యాత్ర ఎంతో ఉపయోగిస్తుందని వారు గట్టిగా నమ్ముతున్నారు.

శ్రీ హల్టన్‌కు ఆ ప్రాంతాలకు సంబంధించిన చారిత్రిక వింతలు. విశేషాలు చెప్పటానికి ఒక యాత్రా దర్శకుని "గైడ్" ఏర్పాటు చెయ్యగలరనుకుంటాను,

మిగతా విషయాలు ముఖాముఖి మాట్లాడుకుందాము. ఈ కలానికి రాయటానికి "ఇంకేం" లేదు.

ఇట్లు. మిత్రుడు,
దిలావర్ సింగ్.

ఉత్తరం చదివిన కరుణాకరానికి క్షణం సేపు ఏం చెయ్యాలో తోచలేదు. మినియాపొలిస్ - మినిసోటా యూనివర్సిటీలో ప్రొఫెసర్ హాలన్‌కి మంచి పేరుంది. ఏషియాటిక్ సొసైటీ ఫెలోషిప్‌మీద ఆయన ఇండియా వస్తున్నట్లు కూడా ఈ మధ్య పేపర్లో చూశాడు. కానీ కరుణాకరానికి అర్థంకానిది మిగతా ప్రదేశాలు చూడకుండా శ్రీ హల్లన్ ఇంత త్వరగా గుంటూరు ఎందుకు వస్తున్నారు అనే సంగతి...



డాక్టర్ హాలన్‌కి మిస్టర్ దిలావర్‌సింగ్‌లకు చక్కని ఏర్పాటు చెయ్యటం కరుణాకరానికి అంత కష్టతరమైన పనికాదు. కాపోతే వచ్చిన చిక్కల్లా ఒక్కటే. గైడ్‌గా ఎవర్ని ఏర్పాటు చెయ్యాలి అనే విషయం అతన్ని ఎక్కువగా కలవరపరుస్తోంది. వారిద్దరికీ తెలుగురాదు. ఇంగ్లీషులో తను చెప్పగలడు గానీ తనకు భాష వచ్చుగాని సబ్జక్టు తెలీదుగదా! ఏదో తగిన ఏర్పాటు చెయ్యాలి.

ఆలోచిస్తూ ట్రిచినాపలి సిగార్ ముట్టించాడు కరుణాకరం. బద్ధకంగా పైకిలేస్తున్న పొగ వింత వింత ఆకృతులుగా మారుతూ సీలింగువైపు వెళ్ళిపోతూంది.

కరుణాకరానికి దిలావర్‌తో పరిచయం చాలా యాదృచ్ఛికంగా జరిగింది. ఢిల్లీలో 1[illegible]వ ఆల్ ఇండియా ఫోటోగ్రాఫిక్ సలాన్ జరిగింది. గుంటూర్ లైన్స్‌క్లబ్ తరపున డెలిగేట్‌గా వెళ్ళాడు కరుణాకరం. అతను తీసిన కొన్ని ప్రొఫైల్సు, ప్రకృతి దృశ్యాలు పోటీలోకి సెలక్టయాయి. కాలేజీలో ఎకనామిక్స్ లెక్చరర్‌గా పని చేస్తున్న కరుణాకరానికి ఫొటోగ్రఫీ ఒక హాబీ మాత్రమే. 'ఎక్స్‌ప్లాయిటేషన్ ఆఫ్ ది రూరల్ సీన్' అనే మాతృకమీద జరిగిన సదస్సులో కరుణాకరం చాలా గొప్పగా మాట్లాడాడు. సెమినార్‌లో పాల్గొన్నవారంతా ఎంతో మెచ్చుకొన్నారు. అతను తీసిన శ్రమజీవులు, వానలో పల్లె పడుచులాంటి అత్యుత్తమ ఛాయాచిత్రాలు పూర్తిహక్కులతో కొనుక్కుంటానని తనంతట తానుగా పరిచయం చేసుకుంటూ ఒక సర్దార్జీ వచ్చాడు.

అతను దిలావర్‌సింగ్. తను ఒక పెద్ద ఎడ్వర్‌టైజింగ్ ఏజన్సీకి బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌గా ఉంటున్నానని చెప్పాడు. కాని రెండు కారణాల వల్ల ఆ డీల్ పూర్తికాలేదు. అందుకు ముఖ్యమైన కారణం కరుణాకరానికి ప్రొఫెషనల్ ఛాయాగ్రాహకుడుగా మారటం సుతరామూ గిట్టకపోవటం. కాగా దిలావర్‌సింగ్ చెప్పిన కొన్ని షరతులు అతనికి నచ్చకపోవటం. కాని దిలావర్ దంపతులు ఇచ్చిన ఆతిథ్యం మరపురానిది. అప్పటినుంచి ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారా స్నేహం పెంపొందింది.

# గేలం కొరికిన చేప

దిలావర్‌కి చాలమంది ప్రముఖవ్యక్తులతో పరిచయం ఉందికాని విదేశీయులతో కూడా అంత సన్నిహిత సంబంధాలున్నాయన్న విషయం కరుణాకరం ఊహించలేకపోయాడు.

చెదరకుండా వ్యాక్సుతో గట్టిగా బంధించిన గడ్డం. గొఱ్ఱెపొట్టేలు కొమ్ముల్లా మెలికలు తిరిగిన మీసాలు, శిఖలు ధరించే మాదిరి పూలపూలదిజైన్ తలపాగా, మల్లెలకన్నా తెల్లగా ఉండే దుస్తులు, హుందాగా, ఎత్తుగా ఆకర్షణీయంగా ఉండే దిలావర్ మంచి స్నేహశీలి. అతనితో అయిదు నిముషాలు మాట్లాడితే తప్పక అతని స్నేహం సంపాదించుకోవాలని ఎవ్వరికైనా అనిపిస్తుంది.

14 ఏప్రిల్ 1968
2/2 బ్రాడీపేట
గుంటూరు —2.


డియర్ సింగ్,

నమస్తే. మీరు వ్రాసిన ఉత్తరంలోని సంగతులు నేను గ్రహించాను. ఇక్కడి ఏర్పాట్లు నేను చెయ్యగలననే ధైర్యం నాకుంది. అనుకున్న ప్రకారం మీరు బయలుదేరి రాగలరు. ప్రత్యేకమయిన ఆహ్వానంతో

మిత్రుడు — కరుణాకరం.

ఉత్తరం వ్రాసి పోస్టుచేయించాడు. ఏర్పాట్లు చెయ్యాలి. వాళ్ళు తిరగటానికి జీప్ రోటరీ సెక్రటరీ విజయకుమార్ నడిగితే ఏర్పాటు చేస్తాడు. గైడ్‌గా ఉండటానికి హిస్టరీ లెక్చెరర్ అంజనేయులుగారితో మాట్లాడి ఒప్పించాలి.

అమరావతి, మంగళగిరి, భట్టిప్రోలు, అద్దంకి, చేబ్రోలు, నాగార్జునకొండ మొదలైన చారిత్రాత్మక ప్రదేశాల్లోని ముఖ్యవిశేషాలన్ని ఆయనకి కొట్టిందేపిండి. కాలేజి విద్యార్థుల్ని ఎన్నోమాట్లు పిక్నిక్స్‌కి, ఎక్స్‌కర్షన్స్‌కి ఉండవల్లి కొండపల్లి, కొండవీడులాంటి చోట్లకి ఆయన తీసుకెళ్ళారు. ఆయన వయస్సులో పెద్దవారవటంవల్ల ఇల్లా నాలుగైదురోజులు జీపులో విశ్రాంతిలేకుండా తిరగటం తన ఆరోగ్యానికి పడదంటారేమో అనే అనుమానం ఉన్నా ప్రయత్నిద్దాం అనుకొన్నాడు కరుణాకరం. వెంటనే విజయకి ఫోన్ చేసి అతనిచేత జీప్ సంగతి ఓకే అనిపించుకొని అంజనేయులు గారింటికి బయలు దేరాడు కరుణాకరం.




స్కూటర్ అంజనేయులు గారింటిముందు ఆగింది. పూజలో ఉన్న మాస్టార్ని లేపడం ఇష్టంలేక హాల్లో ఉన్న పేపరు చూస్తూ కూర్చున్నాడు కరుణాకరం.

"ఏదో పనిమీద వచ్చినట్లున్నారు" లోపల్నించి వస్తూనే ప్రశ్నించారు అంజనేయులుగారు

"అవునండీ ఢిల్లీనుంచీ మామిత్రుడు. అతని అమెరికన్ స్నేహితుడు. ఇక్కడి చారిత్రాత్మక అవశేషాలు చూడటానికి వస్తున్నాం అని వ్రాశారు. నాకు చరిత్రతో బొత్తిగా పరిచయం లేదని తెలుసుగదా తమకు. కనుక మీరు వారికి ఈ విశేషాలన్నీ చెప్పగలరేమో అని రిక్వెస్ట్ చేదామని వచ్చాను. వెంటనే వచ్చిన పని చెప్పేశాడు కరుణాకరం

"వారి నామధేయం" కొంచెం అనుమానంగా అడిగారు అంజనేయులుగారు

"డాక్టర్ హల్టన్. యూనివర్శిటీ ఆఫ్ మినిసోటా మిస్టర్ దిలావర్ ఆఫ్ ఢిల్లీ పబ్లిసిటీ ఏజన్సీ." ఎందుకో అంజనేయులుగారు ఒక నిముషం మౌనముద్ర వహించారు. ఈయన



బహుశా ఒప్పుకోరు అని నిర్ధారణ చేసుకొన్నాడు కరుణాకరం.

"అదేంతపనండీ, మనకి తెలిసిందేదో మనం చెపుతాం. అంతదూరంనుంచీ వాళ్ళు వచ్చినప్పుడు మనం తప్పక ఇటువంటి ఏర్పాట్లు, సౌకర్యాలు చేసి, మనదేశానికి ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కి అతిథిమర్యాదలో ఉన్న మంచి పేరు నిలబెట్టాలి. నాకు ఈమారు ఎగ్జామినర్ షిప్‌కూడా లేదు. పేపరుదిద్దటం అంటే నాకు తలనొప్పి. సరదాగా వెళ్దాం."

"చాలా ధన్యవాదాలు. మీకు శ్రమకలిగించినట్లున్నాను.

"అది సరే కరుణాకరం. అటువంటి విజిటర్స్ వచ్చినప్పుడు వుండేందుకు వీలయిన టూరిస్ట్ హోటల్ ఒక్కటికూడా లేదే మనవూళ్లో కరుణాకరం ఊహించని సంగతి బయటపెట్టారు

"హోటల్ శంకర్"లో రూమ్స్ తీసుకుందాం అనుకుంటున్నాను వాళ్ళకి నచ్చుతుందంటారా"

'ఏంచేస్తాం. సరే కానీ' విట్టూర్చారు అంజనేయులుగారు.



వయోవృద్ధులైన అంజనేయులుగారిలో ఉత్సాహం ఉంది. చరిత్రాధ్యయనానికి వారి జీవితం అంకితం అయిందా అనిపిస్తుంది. ఎప్పుడూ లైబ్రరీలో పుస్తకాలు చదవడం. వాటిలో సారాన్ని నోట్ చేసుకుంటూ ప్రొద్దస్తమానూ అన్వేషణలో ఉండేవారివంటి వ్యక్తులు అరుదు. ఆయన ఒక తపస్వి. కానీ వారిలోని ఏకైక లోపం అల్లా "బుద్ధియిజం" మీద వారికున్న వెఱ్ఱి అభిమానం. బుద్ధియిజాన్ని సమూలంగా నాశనం చేసింది హిందువులేననీ, అది క్షమించరాని నేరంఅనీ, అందుకనే హిందువులు ఇప్పుడు ఇలా బాధలు అనుభవిస్తున్నారని వాదిస్తారు. కాసేపు పిచ్చాపాటీ మాట్లాడి ఇంటికెళ్ళిపోయాడు కరుణాకరం

లెఫ్ హాండ్ ఫోర్‌వీల్ డ్రైవ్ విల్లిస్ కొత్త జీప్ విజయవాడ స్టేషన్‌ముందు ఆగింది. ట్రైన్ రాగానే వారిని రిసీవ్ చేసుకొన్నారు. అంతా జీప్ దగ్గరకొచ్చారు.


"మీట్ డాక్టర్ హల్టన్ ఆఫ్ మినిసోటా వర్సిటీ— పరిచయం చేశాడు దిలావర్. స్ఫురద్రూపి, ఎత్తరి అయిన శ్రీ హల్టన్ చాలా బలంగా ఉన్నారు. గోధుమరంగు టెర్లిన్‌సూట్ ఆయనకి ఎంతగానో నప్పింది. ఎన్నో గ్రంథాలు చదవటంవల్ల కామోసు ఆయన నేత్రాలు ఒక విధమైన తేజస్సుతో ప్రకాశిస్తున్నాయి.

"గ్లాడ్‌టు మీట్ యూ. ఐ యామ్ కరుణాకరం, లెక్చరర్ ఇన్ ఎకనామిక్స్." మీట్ మిస్టర్ అంజనేయులు లెక్చెరర్ ఇన్ హిస్టరీ అండ్ యువర్ గైడ్ హియర్" కాసేపు ఆగాడు కరుణాకరం.

"ఇట్ ఈజ్ నైస్ టు సీ యూ. దిలావర్ డూయూ నో హిమ్ బిఫోర్" "నో బాస్"

విల్ షో యూ ఆల్ ది ప్లేసెస్ హియర్" చిరునవ్వు నవ్వారు అంజనేయులుగారు

అందరూ ఎక్కిన తరువాత జీప్ బయలుదేరి ఒక్క గంటకన్నా తక్కువ కాలంలోనే గుంటూరు చేరుకుంది. ప్రయాణ బడలిక వల్లా అప్పుడే పరిచయాలు జరిగిఉండటం వల్లా జీప్‌లో ఎక్కువగా సంభాషణ జరగలేదు. హోటల్ బాగానే ఉందన్నారు వాళ్ళు. అతిథులకు తోడుగా అంజనేయుగార్నుంచి ప్రత్యేక



మయిన ఏర్పాట్లు చెయ్యటానికి వెళ్ళాడు కరుణాకరం.

మర్నాడు బ్రేక్‌ఫాస్ట్ ముగియగానే ముందరే నిర్ణయించిన కార్యక్రమం ప్రకారం అమరావతి వెళ్ళారు. రోడ్డు గతుకులుగా ఉండి కొంచెం ఇబ్బంది పెట్టినా అక్కడి శిల్పాలు, దేవాలయాలు చూశాక ఆ శ్రమ మర్చిపోయారు.

ఆంజనేయులుగారు అమరావతీ శిల్ప సౌభాగ్యాన్ని గురించి చక్కని ఇంగ్లీషులో, వర్ణనలతో, నిజంగా జరిగిన సంఘటనలతో, ముఖ్యమైన తేదీలతో వివరంగా చెబుతుంటే ఓశ్రేష్ఠలై వింటున్నారు శ్రోతలు హాలన్ దిలావర్ కరుణాకర్. ఇంత సబ్జక్టు తెలిసిన పంతులుగారు విద్యార్థులలో ఎందుకు పాప్యులర్ కాలేదో అర్థం కాలేదు కరుణాకరానికి.

"రాతి పలకలపైన కుడ్యాలపైన ఉబ్బెత్తుగా శిల్పాలను చెక్కటంలో శాతవాహనుల కాలంనాటి శిల్పులు అపూర్వమైన నిపుణతను సంపాదించారు. దానినే 'ఎంబాస్సింగ్' అంటారు. ఈ బాస్ రిలీఫ్ చెక్కడాలు మనకు మిగతా భారతావనిలో చాలా తక్కువగా కనిపిస్తాయి. వారు చెప్పిన ప్రతి ముక్కా డైరీలో రాసుకొంటున్నాడు హాల్టన్. అభ్యంతరపెట్టేవారు లేరుకాట్టి కనబడ్డ ప్రతి మంచి శిల్పానికి ఫొటో తీస్తున్నాడు దిలావర్. ఇండియన్ ఆర్కియాలాజికల్ మ్యూజియంలలో ఒక్క రూపాయిస్తే ఆ వాచ్‌మెన్ ఏమీ అనడనీ, ఫొటోలు తీసుకోనిస్తాడనీ అమెరికాలోనే తెలిసిందట డాక్టర్ హాలన్‌కి. ఆ మాట కొంచెం బాధ పెట్టినా అందరూ నవ్వేశారు.

కారాకిళ్ళీ నములుతూ మళ్ళీ చెప్పసాగారు ఆంజనేయులుగారు 'గుంటూరుజిల్లా సత్తెనపల్లి తాలూకా, కృష్ణానదిఒడ్డున 16° 34' 45" ఉత్తర అక్షాంశముపైననూ 80° 24' 21" తూర్పు రేఖాంశముపైనా ఉన్న ఈ అమరావతి ఇప్పుడు హిందువుల, శైవుల పుణ్యక్షేత్రమైన శ్రీ అమరలింగేశ్వరాలయంవల్ల పేరుగాంచినా ఇదిఒకప్పుడు అసలు జైన, బౌద్ధమత యాత్రాస్థలమనే విషయం నిర్వివాదాంశం" వారి వాక్ప్రవాహం శ్రోతల్ని ముగ్ధుల్ని చేసింది.

క్రీ. శ. 78 శతాబ్దిలో గౌతమీపుత్ర శాతకర్ణి ధాన్యకటకం అనే పేరుతో ఈ ప్రదేశాన్ని రాజధానిగా చేసుకొని పాలించాడు. అమరావతి

## గాథావళి - 210

# అందుకే భయం

ఒకసారి అలక నారాయణగజపతి మహారాజు విహారయాత్రకి ఊటీ వెడుతూ, తమవెంట జగద్విఖ్యాత హరికథకులు శ్రీ నారాయణదాసుగార్ని తీసుకువెళ్ళారు.

ఊటీలో ఆ సమయంలో ఒక ప్రసిద్ధ ఇటాలియన్ నర్తకుని నాట్య ప్రదర్శనం జరిగింది.

ఆ ప్రదర్శనం చూడటానికి పోతూ రాజావారు దాసుగార్ని 'దాసుగారూ మీరూ వస్తారా?" అని ప్రశ్నించారు.

వెంటనే దాసుగారు "నాను ప్రభూ! ఆ మోటారుకారంటే నాకు భయం" అన్నారు.


రాజావారు "భయంలేదు. నేనే నడుపుతానన్నారు" అందుకు దాసుగారు 'రాజావారూ! అందుకే భయం నాకు" అన్నారు అమాయకంగా. ఇది దాసుగారి వాక్చమత్కృతికి చక్కని ఉదాహరణ.

"నారాయణదాస శతజయంత్యుత్సవ సంచిక ఆధారం"

సేకరణ : ఆకెళ్ల సూర్యనారాయణమూర్తి

స్తూపంమీద మౌర్య లిపిలో శాసనము ఉండటం వల్ల ఇది మౌర్యులకే చెందినదనికూడా అనుకొంటున్నారు కొందరు చరిత్రకారులు"

అలిసిపోయిన హాలన్ గుంటూరు వెళ్ళి మధ్యాహ్నం భోజనం చేద్దాం అనటంతో అమరావతి ప్రోగ్రాం అయిపోయింది.



ఆ మర్నాడు జీపు చుట్టూరా చేరిన పిల్లల్ని చెదరగొడుతున్నాడు డ్రైవర్. అద్దంకి ఏమంత పెద్ద ఊరుకాదు.

"పధ్నాల్గవ శతాబ్దిలో ప్రోలయ వేమారెడ్డి అనంతరం అతని పెద్దకొడుకు పోతారెడ్డి అద్దంకికి రాజయాడు" ఉత్సాహంగా వినేవాళ్ళుంటే ఎన్ని కథలైనా చెప్పగలరు ఆంజనేయులుగారు.

"మిస్టర్ ఆంజనేయులూ. కెన్ వి ఆస్క్ యూ ఎ క్వెశ్చన్ ప్లీజ్" మధ్యలో ఆపాడు హాల్టన్.

"యస్ డెఫెనెట్‌లీ క్యారీ ఆన్"


"యాజ్ ఎ హిస్టారియన్ .. డూ యూ ఫీల్ రెడ్డిస్ ఆర్ ఆల్వేస్ డామినేంట్ ఇన్ ఆంధ్రా' పూర్వకాలం నుంచి ఇప్పటివరకు ఆంధ్రుల్ని పాలించింది రెడ్డే అయుంటారనే అనుమానం హాల్టన్ వ్యక్తపరిచాడు.

"నో చాలా మంది రాజులు. రాజవంశాలు ఆంధ్రలో ఉన్నాయి. రెడ్డిరాజులు ఒక్కరే అనుకోటం పొరపాటు."

ఎండవేడి తీక్షణంగా ఉంది. ఢిల్లీ ఎండలకలవాటుపడ్డ దిలావర్ ఎలాగో తట్టుకుంటున్నాడు కాని డాక్టర్ హాల్టన్ చాల అవస్థపడుతున్నాడు. ఈ తాపానికి తట్టుకోలేక కోటు, పాంటు షర్టు విప్పేసి షార్ట్సు, బనీనుతో ఉన్నాడు.

కాసేపు విశ్రాంతి తీసుకోటానికి దగ్గర్లో ఉన్న వేపచెట్టుక్రింద కూర్చున్నారు. శుభ్రంచేసి పైపు వెలిగించాడు డాక్టర్ హాలన్. దిలావర్ హోల్డర్లో పెట్టిన సిగరెట్ ముట్టించి సన్నగా వదులుతున్నాడు. కారాకిళ్ళీ ఆరో ప్రాణం హిస్టరీ మాస్టార్కి. సిగార్ ఎప్పుడూ హస్తభూషణం కరుణాకరానికి. వాటర్ బాటిల్లో నీళ్ళన్నీ ఖాళీచేశాక గుంటూరు చరిత్ర క్లుప్తంగా చెప్పసాగారు మాస్టారు.

"గుంటూరును చాలమంది రాజులు పాలించారు. వారిలో చివరివాడు నిజాం షాహీ వంశస్థుడు బసాలత్ జంగ్. 18వ శతాబ్ది చివరిలో ఇతని రాచరికం అంతమయి గుంటూరు సర్కారు ఆంగ్లేయుల హస్తగతం అయింది."



## గేలం కొరికిన చేప

"విజానికి ఇప్పటి గుంటూరు మండలాన్ని ఓఢ్ర గజపతులు, విజయనగరరాజులు గోల్కొండ కుతుబ్‌షాహీలు తరువాత నిజాంషాహీలనబడే హైదరాబాద్ పాలకులు పరిపాలించారు. అందు కనే రెడ్డి రాజులొక్కరే గుంటూరు పాలకులు అనే అభిప్రాయం తప్పన్నాను"

"కానీ ఒక్క విషయంమాత్రం నిజం డాక్టర్ హల్టన్, చరిత్ర ఒక చచిపోయిన శాస్త్రంగా భావిస్తున్నారు మావారు, విదేశాలలోవలే చరిత్ర కారులకూ, ప్రదర్శనశాలలకూ ఇక్కడ తగినంత ప్రాముఖ్యం ఇవ్వటంలేదు. ఉదాహరణకు చేబ్రోలు చూడండి."

"అతి ప్రాచీన కాలంనుంచీ అనన్య ప్రఖ్యాతి గాంచిన నాటి తామ్రపురే నేటి చేబ్రోలు. ప్రభుత్వ పురావస్తుశాఖవారు ఈ గ్రామంపై అంతగ శ్రద్ధ చూపించలేదు. కారణం అనూహ్యం రెండువందల సంవత్సరాలక్రితం క్రీస్తుపూర్వం ఆంధ్ర శాతవాహనులు. ఇక్ష్వాకులు పల్లవులు చాళుక్యులు అందరూ పరిపాలించిన ఏకైక అపూర్వ నగరం ఇది."

"ఇక్కడి మహాశేనుని ఆలయ ప్రాంగణం లోని అతి విలువైన చలువరాళ్ళు చాలదూరంలో ఉన్న చల్లపల్లి కోట గోడలో కనుపిస్తాయి. భట్టిప్రోలు స్థూపంలో పెద్ద పెద్ద రాతి పలకలు వెల్లటూరు మురుగుకాల్వల కిరుప్రక్కలా పాతుడు రాళ్ళుగా వాడుతున్నారు. చినగంజాం దగ్గర ఉప్పుగుండూరులో ఫరంగులు దిన్నె అనే ప్రదేశం ఉంది. ఒకసారి నేను అక్కడికి వెళ్ళటం తటస్థించింది. అక్కడ ఉండవలసిన పదితథాగతుని విగ్రహాలు ఇప్పుడు లేవు. ఒక్కటే ఉంది. అవి ఏమయ్యామో తెలిస్తే మీరంతా ఆశ్చర్యపోతారు. వాటిని పిండిగా కొట్టి మానికె పదిపైసల చొప్పున ముగ్గుగా అమ్మేశారు స్థానిక ప్రజలు

'ముగ్గు ఈజ్ ఎ డెకొరెటివ్ పౌడర్ యూజ్డ్ బై ఇండియన్స్"

'రంగోలి హాయినా" అన్నాడు దిలావర్

"యూ ఆర్ కరెక్ట్."

"పరిపాలించిన రాజులందరూ లలిత కళల్ని ప్రోత్సహించారు. శిల్పకళ ఎంతో అభివృద్ధి చెందింది. కాలగర్భంలో కలిసిపోగా మిగిలిన అవశేషాలు ఇప్పుడు మనం చూస్తున్నాం. తెలుగులో ఒక సామెతుంది. రాజుల సొమ్ము రాళ్ళపాలు ప్రజల సొమ్ము బుగ్గిపాలు అని. మాట్లాడుకుంటూ అంతా జీప్ ఎక్కారు.

## దీపావళి గీత జీవన సంగీతం

మళ్ళీ దీపావళి వెల్లువ వచ్చేసింది!
ఈసారైనా బుద్ధి తెచ్చుకొని
స్వార్థంతో నలుపెక్కిన నీ ముఖాన్ని
కాంతి నీరంతో కడుక్కో!
చరిత్ర తెల్లబడుతుంది!!

గ్రహిస్తే —
ఇప్పటికైనా మించిపోయింది లేదు!
నీ యింటి వెన్నుగాడి యింకా విరగలేదు
నిశ్చితంగా నిద్రపోయే నీ పాపాయి కల చెరగలేదు!!

అందుకే —
నీ చూపుల్లో జిల్లేళ్ళు మొలవకముందే
నీ ఆలోచనల్లో గండ్లు పడకముందే
జీవితంలో పూర్తిగా శిశిరం తలెత్తక ముందే,
లోకాన్ని దగ్ధం చేస్తున్న
నీ నరనరానా ప్రజ్వరిల్లే
భయంకర దురాలోచనా విద్యుత్తును నిలుపు!
సాటివాని రక్తాన్ని రుచి మరిగిన
నీ గుండెల్లో గాండ్రించే దురధికార శార్దూలాన్ని,
సామాన్యుణ్ని పూట పూట పీలికలుగా చీల్చే
అహంకారపూరిత ఉన్మత్త రాజకీయపు వేటకుక్కల్ని

తరిమేయ్!

సహజీవన శాంతిపథంలో ముళ్ళగాదు
గులాబీలు పర్చటం నేర్చుకో!
ప్రపంచానికి మైనారిటీ వెళ్లింది
దుర్బుద్ధులన్నీ మానుకో!
ఉతికిన బట్టలా కనీసం
పవిత్రతను పొదువుకో!

అందుకే యీ హెచ్చరిక —
వీళ్ళంతా మల్లె పూల్లాంటి మనుష్యులు
మనసులేని వాడ్ని గుర్తించరు,
వీళ్ళంతా "ఎక్స్‌-రే" కిరణాలు
రోగజీవుల్ని సనేమిరా క్షమించరు!!

యం. కె. సుగమ్ బాబు

వల్ల టి తా.రోడ్డుమీద జీప్ అద్దంమీద ఆవ గింజలా జారిపోతోంది. గుంటూరుఇంకా ఏదెని మిది మైళ్ళుందనగా ఒక పల్లెటూరులాంటిచోటు సడెన్‌గా జీప్ ఆపమన్నాడు డిలావర్. బహుశా ఏదైనా మంచి సబ్జక్ట్ దొరికిందేమో ఫొటో తీను కోటానికి అనుకున్నారు అందరూ. కాని అతడి దృష్టి నాకర్షించినవి రోడ్డుప్రక్కనున్న ఎత్తైన రాళ్ళు. పొలాల్లో దిబ్బలమీద అస్తవ్యస్తంగా పడున్న విరిగిపోయిన విగ్రహాల ముక్కలు.

"దీని గూర్చి కొంచెం చెబుతారా" ప్రార్థనా పూర్వకంగా అడిగాడు డిలావర్.

టేప్ రికార్డర్ ఆన్ చేసినట్లు చెప్పసాగారు ఆంజనేయులుగారు.


"ఇది రావులంపల్లి అనే గ్రామం శివారు. నిజాం షాహి డైనాస్టీకి చెందిన ఆఖరిరాజులు దీనిని పాలించారు. బౌద్ధుల కోసం. జైనుల కోసం బంధించిన ఆరామాలు. చైత్యాలుఇక్కడ ఉండేవి. వాటిని హిందూ దేవాలయాలుగా మార్చారని కొందరంటారు. మీకు కనుపించే ఆ విరిగిన విగ్రహం శ్రీ వరుడనే భిక్షుకునిది. ప్రక్కనే ఉన్న స్త్రీ రూపం రాహులిక అనే స్థానిక బ్రాహ్మణ కన్యది. వారి ప్రేమ నిషిద్ధమైనది కావటంవల్ల వారు సంఘ బహిష్కృతులయారు. ఆ అజ్ఞాత ప్రేమికుల చిహ్నంగా ఆ ప్రాంతం పూర్వం రాహులాపురంగా పిలువబడేది. అదే క్రమేణా రావులంపల్లిగా మారింది"

ఈ కథకంటే ముఖ్యమైనసంగతి ఈ శిల్పాలు చెక్కిన శిల్పాచార్యుని ప్రతిభ. కళాకౌశలము అంతకుమించిన పేర్పరితనము. పైకి పిండుగా కనుపించే ఈ విగ్రహాల లోపలంతా డొల్ల. ఎక్కడా పిడిగా రంధ్రం కనపడని ఈ ఏకశిల లోపలిభాగాన్ని ఎట్లా దొలిచారో ఊహించటం కష్టం. ఈవిధంగా దొలిచిన శిల్పాలు చెయ్యటంలో ముఖ్యోద్దేశం. అవి ఒకచోటినుంచి మరోచోటికి తీసుకొనిపోవటానికి తేలికగా ఉంటాయి. ఆనాటి రాజులకు శత్రుభయం ఎక్కువగా ఉండేది. రాజధానులు తరచూ మారుస్తూ ఉండేవారు. అందుకనే ఈ నూతన ప్రక్రియ వారవలంబించారు."

ఒక్క నాగార్జునకొండతప్ప మిగిలినవన్నీ పూర్తయిపోయాయి. పాయంత్రం గుంటూరు కల్చరల్ ఎసోసియేషన్ వారిచ్చిన తేనీటివిందుతో సరదాగా గడిచిపోయింది.

సాగర్ వెళ్ళాలనే ఉద్దేశంతో లాడ్జికెళ్ళి చూసిన కరుణాకరం. ఆంజనేయులుగారు నిర్ఘాంతపోయారు. అర్ధరాత్రి రూములు ఖాళీచేసి వెళ్ళిపోయారని చెప్పాడు లాడ్జి ఓనరు.

వెళ్ళిపోతున్నట్లు మాటమాత్రం చెప్పలేదే




అని ఆశ్చర్యపోతున్న కరుణాకరంతో వెంటనే రావులంపల్లి వెళ్దాం అన్నారు ఆంజనేయులుగారు. అక్కడేముంది. బెజవాడ స్టేషన్ కెళ్దాం అన్నాడు

"అవును. అక్కడేం ఉండదు. అదే మనక్కావలసింది." అక్కడికెళ్ళి చూస్తే శ్రీవరుని శిల్పం రాహులిక శిల్పాలు లేవు. నువ్వు వెళ్ళి పోలీసు రిపోర్టు ఇవ్వు. ఆదుర్దాతో ఆయన నుదుట స్వేదాన్వితమైంది

పదిరోజుల అనంతరం క్లబ్‌లో కనబడినప్పుడు మిగతా వారందరికీ కూడా ఇల్లా చెప్పారు ఆంజనేయులుగారు

"హల్టన్, డిలావర్ చరిత్ర అవశేషాలు ("హిస్టారికల్ యాంటిక్విస్") దొంగతనంచేసి విదేశీ ప్రదర్శనశాలలకు అమ్మే ఒక ముఠాకు చెందినవారు, అటువంటి ముఠా ఒకటి చలాకీగా పనిచేస్తోందని, ఆచూకీ దొరికితే ప్రభుత్వంతో సహకరించమని విజ్ఞప్తి ఒకటి వచ్చింది. వారు తస్కరించినవి ప్లాసర్ ఆఫ్ పారిస్‌తో చేసిన పోతపోసిన నకిలీ నమూనాలు. పాతవిగా కనబడటంకోసం వాటికి ఎఱ్ఱరేగడి మట్టి పూసి అక్కడ పెట్టాము. అసలు విగ్రహాలు రాజధానిలో మ్యూజియంలో సురక్షితంగా ఉన్నాయి. కొంతకాలను దొంగిలించటం చాలా పాతవిషయం. ఇరవైయ్యోవ శతాబ్దిలో దొంగతనాలు వింత వింతగా మారాయి, అందుకనే చతుష్షష్టి కళల్లో దొంగతనం కూడా చేర్చారు, మెరిసేదంతా బంగారంకాదు. ఎవరు పెద్దమనుషులో ఎవరు దొంగలో చెప్పటం కష్టం. ఇటువంటి దొంగతనాల్లో రెండు రకాలున్నాయి. ధనాపేక్షతో చేసేవికొన్ని. సరదా కోసం చేసేవి కొన్ని. కొంత మందికి క్లెప్టో మానియా' అనే మానసిక రుగ్మత ఉంటుంది. నా సిగిరెట్ కేస్ డిలావర్ దొంగిలించినప్పుడు నా కనుమానం వచ్చింది. పైగా ఇతను డాక్టర్ హల్టన్ కాదని నాకు తెలుసు. ఆయన అస్వస్థత వల్ల తన ఇండియా పర్యటన వాయిదావేసుకున్నట్లు నాకు ఉత్తరం వ్రాశారు.

ఇండియాలో ఉన్న ప్రతిరాయబారి చారిత్రాత్మకం ప్రతిబొమ్మా మన సంస్కృతిని తెలుపుతుందను కొనే విదేశీయులెంతోమంది ఉన్నారు. చారిత్రాత్మక పురావస్తు విశేషాల విలువ వాటి మొహం మీద కనబడకపోవచ్చు. అది ఒక మామూలు రాతిముక్కే. చెక్క బొమ్మే కావచ్చు. కానీ దానిని తస్కరించటం దానివెనుక వున్న చరిత్ర నపహరించటం అవుతుంది.

ఇట్లా దొంగతనం చేసినవికాక వంశపాకం పర్యంగా వచ్చినవి వేలంపాటలో కొనటమో అమ్మటమోచేసే కంపెనీలకుకూడా ఈ వర్తమానం ప్రభుత్వంవారు పంపించారు.

దొరైసింగం అండ్ సన్స్ — యాంటిక్విటీస్ అండ్ ఆక్షనర్స్ — మైక్రాఫ్ట్‌రోడ్ — మద్రాస్. పాల్కీవాలా అండ్ కో. చాందినీచౌక్. ఢిల్లీ వారూ హల్టన్ — డిలావర్ సింగలను పట్టుకోటానికి ఎంతో సహకరించారు."

ఆంజనేయులుగారు ఈ విషయాలన్నీ చెప్తుంటే కరుణాకరానికి నోటమాట రాలేదు.

★